# నవభూమి హైదరాబాద్

26 సెప్టెంబర్,2024 గురువారం|పేజీలు:9

www.epaper.navabhoomi.in


త్వరలో

# 35 వేల ఉద్యోగాలు

- ఉపాధి లేక యువత చెడు వ్యసనాల బాట
- విద్యార్థుల నైపుణ్య శిక్షణ ప్రభుత్వం బాధ్యత
- వచ్చే ఏడాది నుంచి డిగ్రీ, ఇంజనీరింగ్‌లో ఇంటర్న్‌షిప్
- కనీస ప్రమాణాల్లేని కాలేజీలకు సీఎం హెచ్చరిక
- 38 కాలేజీల్లో బీఎఫ్ఎస్ఐ స్కిల్ ప్రోగ్రాం ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, సెప్టెంబర్ 25, నవభూమి ప్రతినిధి-** ప్రపంచానికి నైపుణ్యమున్న యువతను అందించాలని తమ ప్రభుత్వం లక్ష్యంగా ఎంచుకుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్ ను ఎడ్యుకేషన్ హబ్ గా మార్చటంతో పాటు... నైపుణ్యాల అభివృద్ధి చిరునామాగా తీర్చిదిద్దుతామని అన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఉపయోగపడే సాంకేతిక నైపుణ్యాలు నేర్పించే గమ్యస్థానంగా హైదరాబాద్ ను విశ్వ వేదికపై నిలబెట్టేందుకు అందరి సహకారం కావాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. తెలంగాణలో గత పదేండ్లలో నిరుద్యోగం పెరిగిందని, గత పదేండ్లలో నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించలేదని అన్నారు. టీఎస్పీఎస్సీ వెబ్ సైట్లోనే 30 లక్షల మంది నమోదు చేసుకున్నారని, రాష్ట్రంలో దాదాపు 50 లక్షల మంది నిరుద్యోగులు వీధిన పడే పరిస్థితి వచ్చిందన్నారు. అందుకే రాష్ట్రంలోని నిరుద్యోగ సమస్య తీవ్రతను ప్రజా ప్రభుత్వం గుర్తించిందని, తాము అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే 30 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు ఇచ్చామన్నారు. డీఎస్సీ, గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, తదితర ఉద్యోగాలన్నీ కలిపి మరో 35 వేల ఖాళీల భర్తీ ప్రక్రియ ప్రస్తుతం కొనసాగుతుందని చెప్పారు. రాబోయే రెండు మూడు నెలల్లో మరో 35 వేల ఉద్యోగ నియామకాలు చేపట్టేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని చెప్పారు. బుధవారం ఉదయం మాసబ్? ట్యాంక్? జేఎన్టీయూ ఆడిటోరియంలో రాష్ట్రంలోని 38 కాలేజీల్లో బీఎఫ్ఎస్ఐ నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ లింబాద్రి, బీఎఫ్ఎస్ఐ కన్సార్టియం ప్రతినిధులు మమతా మాదిరెడ్డి, రమేష్ ఖాజా, ఎక్విప్ సంస్థ ప్రతినిధులు హేమంత్ గుప్తా, జి.సాయికిరణ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యమున్న యువతను తయారు చేసి.. ఉపాధికి భద్రత కల్పించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే బీఎఫ్ఎస్ఐ ప్రతినిధులతో చర్చలు జరిపామని, వారు ఇచ్చిన ప్రతిపాదనలతో ఈవినూత్న కార్యక్రమం చేపట్టామన్నారు. రాష్ట్రంలో ఇప్పుడు డిగ్రీలో చేరిన పది వేల మంది డిగ్రీ విద్యార్థులు తమ పట్టా పొందే నాటికి నైపుణ్యాన్ని నేర్చుకునేలా ఈ ప్రోగ్రాం రూపకల్పన చేసినట్లు చెప్పారు. ఈ శిక్షణ పొందిన విద్యార్థులకు బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సర్వీస్, ఇన్సూరెన్స్ రంగంలో ఉద్యోగాలకు ఢోకా ఉండదని అన్నారు. అవసరమైన నిధులను ఇచ్చేందుకు ముందుకు వచ్చిన ఎక్విప్ సంస్థను, ఈ కోర్సు సిలబస్ను రూపొందించిన బీఆర్ఎస్ఎఫ్ ప్రతినిధులను ముఖ్యమంత్రి అభినందించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ప్రతిభ ఉన్నా, నైపుణ్యం లేకపోతే యువతకు ఉద్యోగ అవకాశాలు దక్కవని అభిప్రాయ పడ్డారు. తెలంగాణలో ఏటా మూడు లక్షల మంది విద్యార్థులు డిగ్రీ పట్టాలు పొంది కాలేజీల నుంచి బయటకు వస్తున్నారని, కానీ ఇండస్ట్రీ అవసరాలకు సంబంధించిన నైపుణ్యం లేకపోవడంతో ఉద్యోగాలు పొందలేకపోతున్నారని అన్నారు. అటు పరిశ్రమలకు తమ సాంకేతిక నైపుణ్యమున్న ఉద్యోగుల కొరతను ఎదుర్కుంటున్నాయని అన్నారు. ఈ సమస్యను అధిగమించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతోందని అన్నారు. అందులో భాగంగానే యువతకు నైపుణ్య శిక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందని చెప్పారు. డిగ్రీలు, ఇంజనీరింగ్ విద్యార్థులకు వచ్చే ఏడాది నుంచి ఇంటర్న్షిప్ కూడా ప్రవేశపెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో విద్యార్థులకు ప్రాక్టికల్ నాలెడ్జ్ కూడా సమకూరుతుందని అన్నారు. డిగ్రీ, ఇంజినీరింగ్ విద్యార్థులకు బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ (బీఎఫ్ఎస్ఐ) రంగాల్లో ఉద్యోగాలను కల్పించడమే లక్ష్యంగా వినూత్న కోర్సుకు శ్రీకారం చుట్టినట్లు వివరించారు. నాలెడ్జ్, కమ్యూనికేషన్ ఉంటేనే మంచి ఉద్యోగాలు వస్తాయని, చదివిన డిగ్రీకి, మార్కెట్‌లో ఉన్న డిమాండ్‌కు గ్యాప్ ఉంటోందని సీఎం అన్నారు. బీఎఫ్ఎస్ఐకు అవసరమైన స్కిల్స్ నేర్పేందుకు ఈ కోర్సు ప్రారంభిస్తున్నామని చెప్పారు. పరిశ్రమలకు కావాల్సిన నైపుణ్యాలు అందించే బాధ్యత తమ ప్రభుత్వం తీసుకుంటుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. గత పదేండ్లలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేనందుకు రాష్ట్రంలో కొంత మంది యువత గంజాయి, డ్రగ్స్ లాంటి వ్యసనాలకు బానిసయ్యారని ముఖ్యమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల పట్టుబడిన డ్రగ్ పెడలర్స్‌లో ఇంజనీరింగ్ స్టూడెంట్స్ ఉండటం ఆందోళన కలిగించిందని అన్నారు. డ్రగ్స్, గంజాయి నియంత్రిం చాల్సిన బాధ్యత మనందరిపై ఉందని విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. వ్యసనాల నుంచి యువతను బయట పడేయాలంటే ఉపాధి కల్పించాల్సిన అవశ్యముందన్నారు. ఇంజినీరింగ్ విద్యార్థులు జాబ్ స్కిల్స్ నేర్చుకోవడం లేదని, కొన్ని కళాశాలల్లో అధ్యాపకులు, వసతులు, కనీస ప్రమాణాలు ఉండటం లేదని సీఎం అన్నారు. కళాశాలలు ఇలాగే కొనసాగితే గుర్తింపు రద్దు చేసేందుకు వెనుకాడమని హెచ్చరించారు. టాటా టెక్నాలజీస్ సహకారంతో ఐటీఐలను అప్ గ్రేడ్ చేసి అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లుగా మారుస్తున్నామని, ఇప్పటికే మల్లేపల్లి ఐటీఐలో పైలెట్ ప్రాజెక్టు అమలు చేసినట్లు చెప్పారు. దీంతో ఐటీఐ చదివిన ప్రతి విద్యార్థికి ఉద్యోగం లభిస్తుందని అన్నారు. రాబోయే రెండేళ్లలో రాష్ట్రంలోని అన్నిఐటీఐలను ఏటీసీలుగా మారుస్తామని అన్నారు. ఇటీవలే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ప్రభుత్వం నెలకొల్పిందని, మహీంద్రా గ్రూప్ ఛైర్మన్ ఆనంద్ మహీంద్రాను బోర్డు ఛైర్మన్గా నియమించిన విషయాన్ని గుర్తు చేశారు. దీంతో ఏటా వేలాది మంది యువతకు వివిధ రంగాల్లో జాబ్ గ్యారంటీ కోర్సులు నిర్వహిస్తామని చెప్పారు. పాలిటెక్నిక్ కాలేజీలను అప్ గ్రేడ్ చేస్తామని అన్నారు త్వరలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ,స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటు చేసి, తెలంగాణను దేశానికి రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామన్నారు. ఔత్సాహిక క్రీడాకారులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తామని వివరించారు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో చదివిన వారు ప్రపంచంలోనే పెద్ద సంస్థలకు సీఈవోలుగా ఉన్నారని, అలాంటి వారి సహకారం తీసుకుని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళతామని సీఎం చెప్పారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎక్విప్? సంస్థ రూ. 2.5 కోట్ల చెక్కును ముఖ్యమంత్రికి అందించింది. విద్యార్థుల డేటాతో రూపొందించిన ఎక్విప్ స్కిల్ పోర్టల్‌ను ముఖ్యమంత్రి ఈ వేదికపై ఆవిష్కరించారు.

## అంజయ్య నగర్

# పార్కు స్థలం కబ్జా

- వంద కోట్ల విలువైన స్థలంలో భవనాల నిర్మాణం
- ఆక్రమణదారులకు అమ్ముడుపోయిన అధికారులు
- అక్రమ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లతో అనుమతులు





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 25:** అత్యంత ఖరీదైన గచ్చిబౌలి ప్రాంతంలోని అంజయ్య నగర్‌లో వంద కోట్లకు పైగా విలువైన 1.20 ఎకరాల పార్కు స్థలంపై కబ్జాదారుల కన్నుపడింది. పార్కు స్థలాన్ని కాజేయడానికి స్కెచ్ వేసిన ఆక్రమణదారులు దాదాపు 15 సంవత్సరాల నుండి విడుతలవారీగా తమ ఆధీనంలోకి తీసుకున్నారు. తప్పుడు రిజిస్ట్రేషన్ పత్రాలతో జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులకు లక్షలాది రూపాయల ముడుపులు ముట్టజెప్పి భవన నిర్మాణ అనుమతులు తీసుకున్నారు. అటు రెవెన్యూ ఇటు జిహెచ్ఎంసి అధికారులను మచ్చిక చేసుకుని ఏకంగా హాస్టల్ భవనాల నిర్మాణం చేపట్టారు. "జనం కోసం" అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి బుధవారం శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్‌కు ఫిర్యాదు చేయడంతో ఈ కబ్జా వ్యవహారం మరోసారి తెరపైకి వచ్చింది. రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం, గచ్చిబౌలి సర్వే నెంబర్లు 134, 135, 136 లలో గల ప్రభుత్వ భూమిలో మూడు దశాబ్దాల క్రితం అప్పటి ప్రభుత్వం లేఔట్ చేసింది. 120 గజాల చొప్పున కేటాయించిన ప్లాట్లలో ఇండ్లు కట్టి 4వ తరగతి ఉద్యోగులకు కేటాయించింది. సర్వే నెంబర్లు 134, 136 లోని ఒక ఎకరం 20 గుంటల స్థలాన్ని లేఔట్ లో పార్కు కోసం కేటాయించారు. ఈ పార్కు స్థలాన్ని కబ్జా చేయడానికి ఇతర సర్వే నెంబర్లతో దొంగ రిజిస్ట్రేషన్లు చేయించుకుని 2007 సంవత్సరం నుండి ఆక్రమించుకుంటూ వస్తున్నారు. 2007 ఆగస్టు 23న కసిరెడ్డి భాస్కర్ రెడ్డి ఈ ఆక్రమణపై రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్, జాయింట్ కలెక్టర్, శేరిలింగంపల్లి తహశీల్దార్‌లకు స్థానికుల సంతకాలతో కూడిన వినతి పత్రాలను పలుమార్లు అందజేశారు. విద్యుత్ కనెక్షన్ ఇవ్వవద్దని ఎలక్ట్రికల్ అధికారులకు కూడా లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. కబ్జాదారులకు అమ్ముడుపోయిన రెవెన్యూ అధికారులు చూసీ చూడనట్టు వదిలేశారు. కబ్జాదారులు తప్పుడు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లతో ఇటీవల శేరిలింగంపల్లి సర్కిల్-20 టౌన్ ప్లానింగ్ విభాగంలో భవన నిర్మాణ అనుమతులు కూడా తీసుకున్నారు.

ఈ పార్కు స్థలంలో భవనాలు నిర్మించి హాస్టళ్లకు అద్దెకు ఇవ్వడానికి శరవేగంగా కట్టడాలు కొనసాగుతున్నాయి. 2007 నుండి పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన కసిరెడ్డి భాస్కర్ రెడ్డి మరోసారి బుధవారం శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ కు వినతిపత్రం ఇచ్చారు.

వెంటనే భవన నిర్మాణ అనుమతులను రద్దుచేసి, కట్టడాలను కూల్చివేసి, పార్కును అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు.

## అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల పట్టాలు

8



# కాంగ్రెస్ ఓబీసీ సెల్ జాతీయ కో-ఆర్డినేటర్‌ను సన్మానించిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం



**వనస్థలిపురం నవభూమి ప్రతినిధి** :బుధవారం రోజున హైదరాబాద్ లోని రామంతాపూర్ లో కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జాతీయ కో ఆర్డినేటర్ కత్తి వెంకట స్వామి గౌడ్ ని మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమరవేణి నర్సాగౌడ్, నిర్మల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు అనుముల భాస్కర్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువలు పూల మాలలతో ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది అనంతరం కత్తి వెంకట స్వామి గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ భడుగు బలహీన వర్గాల పార్టీ ఇందులో సమిష్టి నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు కాంగ్రెస్ పార్టీలో అందరికి అన్ని అవకాసాలు అందుతాయి అన్నారు బీసీ నాయకులు గ్రామ స్థాయినుండి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అధిక సంఖ్యలో గెలువాలి అన్నారు కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ కు కట్టుబడి ఉంది అన్నారు స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీల పాత్ర పై చర్చించడం జరిగింది

# డాక్టర్ ఎస్ఎం హుస్సేనీ (ముజీబ్)కి ఉద్యోగులు విజ్ఞప్తి



**ఖైరతాబాద్ సెప్టెంబర్ 25 నవభూమి ప్రతినిది-** ఉద్యోగుల అంతర్రాష్ట్ర బదిలీలు త్వరగా చేపట్టేలా తెలంగాణ మరియు ఆంధ్ర ప్రభుత్వాలను కోరాలని తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ ఎం హుస్సేనీ (ముజీబ్)కి ఉద్యోగులు విజ్ఞప్తి చేసారు . ఈ రోజు తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం, హైదరాబాద్ జిల్లా కార్యాలయములో వారు డాక్టర్ ముజీబ్ ని కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు ఈ సందర్భంగా డాక్టర్ ముజీబ్ మాట్లాడుతూ ఇరు రాష్ట్రాలు ఉద్యోగుల అంతర్రాష్ట్ర బదిలీలకు అంగీకరించాయని, తెలంగాణ ఉద్యోగులు తెలంగాణకు వస్తారని, అలాగే ఆంధ్ర ప్రాంత ఉద్యోగులు వారి రాష్ట్రానికి వెళ్తారని, ఎవ్వరు కూడా ఆందోళన చెందకూడదని అన్నారు

# విందుకు హాజరు

**హైదరాబాద్, సెప్టెంబర్ 25, నవభూమి ప్రతినిధి-** బుధవారం నాడుమన ప్రియతమ నాయకులు తెలంగాణ రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అనంతరం అల్పాహార విందుకు హాజరయ్యారు.ఈ అల్పాహార విందులో సారంగాపూర్ పార్లమెంటు సభ్యులు ఇమ్రాన్ మసూద్,ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర ఎమ్మెల్సీ షానవాజ్ ఖాన్,తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి,ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేశం,ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షులు రోహిన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# హైదరాబాద్‌లో ఆక్రమిత చెరువులు

■ **నాలాలతో పాటు మూసీ పరివాహక ప్రాంతంలో నివసించే అర్హులైన పేదల వివరాలను సేకరించాలని ముఖ్యమంత్రి ఆదేశం**





**హైదరాబాద్, సెప్టెంబర్ 25, నవభూమి ప్రతినిధి-** హైదరాబాద్ లో ఆక్రమిత చెరువులు, నాలాలతో పాటు మూసీ పరివాహక ప్రాంతంలో నివసించే అర్హులైన పేదల వివరాలను సేకరించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అర్హులైన పేదలకు భరోసా కల్పించేందుకు తప్పకుండా ప్రయత్నం చేయాలని అధికారుల కు సూచించారు. అర్హులైన పేద కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఉండకూడదని, వారికి డబుల్ బెడ్రూం ఇల్లు కేటాయించాలని, లేదా ఇతర ప్రత్యామ్నాయం చూపించాలని ఆదేశించారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న చెరువులు, కుంటల పరిరక్షణను బాధ్యతగా చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని వాటిని కాపాడుకోవాల్సిన అవశ్యాన్ని గుర్తు చేశారు. ఇకపై చెర్వులు, నాలాలు ఆక్రమణలకు గురి కాకుండా పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేయాలని ఆదేశించారు. ఇందులో భాగంగా సిటీలో ఉన్న అన్ని చెరువుల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ సెంటర్ కు అనుసంధానం చేయాలని చెప్పారు. అవుటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న చెరువులు, కుంటలు, నాలాలు అన్నింటినీ గుర్తించి ఎఫ్టీఎల్, బఫర్ జోన్లను గుర్తించాలని చెప్పారు. హైదరాబాద్ సిటీలో అవుటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న ప్రతీ చెరువు, నాలాల ఆక్రమణల వివరాలు సేకరించాలని అధికారులను ఆదేశించారు. వీటికి సంబంధించిన పూర్తి స్థాయి నివేదికను తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. అదే సమయంలో నిజమైన, అర్హులైన పేదలకు నష్టం జరగకుండా ప్రభుత్వం చేపట్టే చర్యలుండాలని అప్రమత్తం చేశారు. జూబ్లీ హిల్స్ లో నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్, హైదరాబాద్ మెట్రో రైలు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిశోర్, మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, సలహాదారు శ్రీనివాసరాజు, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఎయిర్ పోర్టు నుంచి ఫ్యూచర్ సిటీకి మెట్రో మార్గానికి సంబంధించి పూర్తి స్థాయి నివేదికను రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఓల్డ్ సిటీ మెట్రో విస్తరణ పనులను వేగంగా చేపట్టాలని చెప్పారు. మెట్రో మార్గాలకు సంబంధించిన భూసేకరణ, ఇతర అడ్డంకులుంటే అధికారులు వాటిపై ప్రత్యేకంగా దృష్టి సారించి, పరిష్కరించాలని సూచించారు. ఎల్బీ నగర్ నుంచి హయత్ నగర్, ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్టతో పాటు మెట్రో విస్తరణకు సంబంధించి పలు అంశాలను ఈ సందర్భంగా అధికారులు సీఎంకు వివరించారు. దసరాలోపు మెట్రో విస్తరణ రూట్ కు సంబంధించి పూర్తిస్థాయి డీపీఆర్ ను సిద్ధం చేసి కేంద్రానికి సమర్పించాలని సీఎం చెప్పారు.

# బిఎఫ్‌ఎస్ఐ నైపుణ్య శిక్షణ ప్రారంభించిన సీఎం





**హైదరాబాద్, సెప్టెంబర్ 25, నవభూమి ప్రతినిధి-** తెలంగాణలో గత పదేళ్లలో నిరుద్యోగం పెరిగింది...గత పదేళ్లలో నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించలేదు. తెలంగాణలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని ప్రజా ప్రభుత్వం గుర్తించింది. అందుకే అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో 30వేల ఉద్యోగాలకు నియామక పత్రాలు అందించాం. ఇతర ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించి 35 వేల ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసాం...రాబోయే రెండు మూడు నెలల్లో మరో 35 వేల ఉద్యోగ నియామకాలు చేపట్టేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.. 2లక్షల ఉద్యోగ నియామకాలు చేపట్టినా రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీరదు.. ప్రతిభ ఉన్నా... నైపుణ్యం లేకపోతే ఉద్యోగ అవకాశాలు రావు.. అందుకే ఈ సమస్యను గుర్తించి నైపుణ్య శిక్షణ అందించే చర్యలు చేపట్టాం.. తెలంగాణలో ప్రతీ ఏటా 3 లక్షల మంది డిగ్రీ పట్టాలు పొంది బయటకు వస్తున్నారు.. కానీ వారికి ఇండస్ట్రీ అవసరాలకు సంబంధించి నైపుణ్యం లేకపోవడంతో ఉద్యోగాలు పొందలేకపోతున్నారు.. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాన్ని అందించాలనే బీఎఫ్ఎస్ఐ తో మాట్లాడాం. బీఎఫ్ఎస్ఐ ఇచ్చిన ప్రతిపాదనలతో ఒక ప్రణాళిక రూపొందించాం.. డిగ్రీ పట్టా పొందేనాటికి విద్యార్థులకు నైపుణ్యాన్ని అందించాలనే ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాం. నైపుణ్య శిక్షణ ఇవ్వడానికి అవసరమైన నిధులను కూడా వాళ్లే సమకూర్చారు.. వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా... ఈ శిక్షణ తరువాత బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సర్వీస్, ఇన్సూరెన్స్ సెక్టార్స్ లో ఉద్యోగాలు పొందుతారు.. ప్రపంచానికి నైపుణ్యం కలిగిన యువతను అందించాలనేదే మా లక్ష్యం.. గత పదేళ్లలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక కొంతమంది తెలంగాణ యువత గంజాయ, డ్రగ్స్ కు బానిసలయ్యారు.. ఇటీవల పట్టుబడినవారిలో ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్ స్టూడెంట్స్ ఉండటం ఆందోళనకరమైన విషయం.. డ్రగ్స్, గంజాయి నియంత్రించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది.. వ్యసనాల నుంచి యువతను బయటపడేయాలంటే ఉపాధి కల్పించాల్సిన అవసరం ఉంది... 65 ఐటీఐలను అప్ గ్రేడ్ చేసి టాటా టెక్నాలజీస్ సహకారంతో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లుగా మారుస్తున్నాం... రాబోయే రెండేళ్లలో అన్ని ఐటీఐలను ఏటీసీలుగా మారుస్తాం.. ఇంజనీరింగ్ కాలేజీలపైనా ప్రత్యేక దృష్టి సారించాం.. కనీస ప్రమాణాలు లేకపోతే ఇంజనీరింగ్ కాలేజీల అనుమతులు రద్దు చేయడం ఖాయం.. పాలిటెక్నిక్ కాలేజీలను అప్ గ్రేడ్ చేస్తున్నాం.. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ద్వారా విద్యార్థులకు నైపుణ్యం అందించబోతున్నాం.. హైదరాబాద్ ను ఎడ్యుకేషన్ హబ్ గా మార్చడమే కాదు.. నైపుణ్యం అందించడంలోనూ హైదరాబాద్ కేరాఫ్ గా మార్చనున్నాం. సాంకేతిక నైపుణ్యానికి హైదరాబాద్ డెస్టినేషన్ కావాలి.. ప్రపంచ వేదికపై హైదరాబాద్ ను విశ్వనగరంగా నిలబెట్టాలి. అందుకు మీ అందరి సహకారం అవసరం. రాబోయే ఏడాదిలో స్పోర్ట్స్ యూనివర్సిటీ , స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటు చేస్తాం. తెలంగాణను దేశానికి రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతాం. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో చదివిన వారు ప్రపంచంలోనే పెద్ద సంస్థలకు సీఈవోలుగా ఉన్నారు. అలాంటి వారి సహకారం తీసుకుని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళతాం.

# ఘనంగా పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు

### ముఖ్యఅతిథిగా రాష్ట్ర బిజెపి సీనియర్ నాయకులు డాక్టర్ నరేష్ హాజరు



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 25, (నవభూమి ప్రతినిధి) :** వివేకానంద నగర్ బాగ్ అమీర్ లో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం బిజెపి కార్యాలయంలో డివిజన్ అధ్యక్షులు నర్సింగ్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రాష్ట్ర బిజెపి సీనియర్ నాయకులు డాక్టర్ నరేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కడు పేదరికంలో పుట్టి, ఆత్మవిశ్వాసంతో అంచలంచెలుగా ఎదిగిన వ్యక్తి సంఘసంస్కర్త పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ అని అన్నారు. దీన్ దయాల్ ఉపాధ్యాయ తన ఆశయం కోసం, దేశం కోసం సర్వస్వం అర్పించిన వ్యక్తి దీన్ దయ ఉపాధ్యాయుని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల రెండో విడత మేలుకొలుపు యాత్రని విజయవంతం చేయాలి: డా. పిడమర్తి రవి



**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 25, (నవభూమి ప్రతినిధి) :** ఈ నెల 27, 28 తేదిలలో మాదిగల రెండవ విడత మేలుకొలుపు యాత్ర ని విజయవంతం చేయాలని డా : పిడమర్తి రవి పిలుపునిచ్చారు. బుధవారం మాదిగల రెండవ విడత మేలుకొలుపు యాత్రకి సంబంధించిన కరపత్రాన్ని చిరుమర్తి రాజుతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు తెలంగాణ మాదిగ జేఏసీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు చిరుమర్తి రాజు లు మాట్లాడుతూ..ఈ నెల 27, 28 మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ లలో అదేవిధంగా 30, అక్టోబర్ 1న నల్గొండ, ఖమ్మం, వరంగల్ లలో ఈ యాత్ర జరుగునట్లు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమానికి మాదిగలు పెద్ద ఎత్తున వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు

# 27 నుండి హస్తకళల ఎక్స్‌పో: గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ వారి ఆహ్వానం

**హైదరాబాద్ సెప్టెంబర్ 25, నవభూమి ప్రతినిధి-** గ్రామీణ కళాకారులు సభ్యులుఉత్పత్తి చేసే కళాకృతులను ప్రదర్శించడానికి సెప్టెంబర్ 27 నుండి అక్టోబరు 7 వరకు పీపుల్స్ ప్లాజా, మార్గ్, హైదరాబాద్‌లో నిర్వహించ బడుతుందని తెలియచేయుటకు మేము సంతోషిస్తున్నామని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమంలో భారతదేశంలోని అన్ని రాష్ట్రాల నుండి 300 స్వయం సహాయక సంఘాల కళాకారులు పాల్గొంటున్నారు. వారిచే తయారు చేయబడిన వివిధ హస్తకళలు, చేనేతలు, సేంద్రీయ ఆహార పదార్థాలు, విభిన్న ఉత్పత్తులను ప్రదర్శిస్తారు. ఈ ఉత్పత్తులను చూడడానికి, కొనుగోలు చేయడానికి భారతదేశంలోని గ్రామీణ కళాకారుల ప్రతిభను ప్రోత్సహించడానికి ప్రజలందరినీ ఆహ్వానిస్తున్నాము.

# సెప్టెంబర్ 24న లాస్ వెగాస్‌లోని మీన్ ఎక్స్పో సందర్శన ప్రారంభం




**హైదరాబాద్, సెప్టెంబర్ 25, నవభూమి ప్రతినిధి-** తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మంగళవారం, సెప్టెంబర్ 24న లాస్ వెగాస్‌లోని మీన్ ఎక్స్పో సందర్శనను ప్రారంభించారు. మీన్ ఎక్స్పో 2024 అనేది లాస్ వెగాస్ కన్వెన్షన్ సెంటర్‌లో సెప్టెంబర్ 24%-%26, 2024 వరకు షెడ్యూల్ చేయబడిన ప్రపంచంలోనే అతిపెద్ద మైనింగ్ ఈవెంట్. ఈవెంట్ తాజా మైనింగ్ ఆవిష్కరణలు, సాంకేతికతలు మరియు యంత్రాలను ప్రదర్శించింది మరియు పరిశ్రమ నిపుణులతో నెట్‌వర్క్‌కు అవకాశాలను అందిస్తుంది (125 దేశాల నుండి 44,000 కంటే ఎక్కువ మంది నిపుణులు హాజరయ్యారు). ప్రపంచంలోని అతిపెద్ద మైనింగ్ పరికరాల తయారీదారుల సమ్మేళనం అయిన లాస్ వెగాస్‌లోని మెన్ ఎక్స్ పో వద్ద సెప్టెంబరు 24న మంగళవారం ఉపముఖ్యమంత్రి చాలా ముఖ్యమైన సమావేశాలను నిర్వహించారు. అతను కొమాట్సు నిర్వహణను కలుసుకున్నాడు వారి తాజా ఉత్పత్తులను - డి475 ఏ8 మైనింగ్ డోజర్, జి డి955-7 మోటార్ గ్రేడర్, జెట్టి44 బ్లాస్టోల్ డ్రిల్, హెచ్ ఆర్ ఎక్స్1000 సైజర్, 12 హెచ్ఎం26 కంటిన్యూస్ మైనర్, డబ్ల్యూ ఈ2350-4 హైబ్రిడ్ వీల్ లోడర్ ఇతర ఉత్పత్తులను పరిశీలించాడు. అతను క్యాటర్‌పిల్లర్ ఇంక్ యొక్క మేనేజ్‌మెంట్‌ను కూడా కలిశాడు. అతను డైనమిక్ ఎనర్జీ ట్రాన్స్‌ఫర్ డి ఈ టి తో కూడిన వారి తాజా ఉత్పత్తి సమర్పణలను పరిశీలించాడు. , 372-టన్నుల క్యాట్ 798 ఏ సి మైనింగ్ ట్రక్, స్వయంప్రతిపత్త రవాణా కోసం కాన్ఫిగర్ చేయబడింది, ది క్యాట్ ఆర్1700 లోడ్-హౌల్-డంప్ ఎల్ హెచ్ డి లోడర్, ది క్యాట్ ఆర్2900 పి జి ఎస్1260 మోడు హెచ్‌డి సిస్టమ్ (ఎనర్జీ) మొబైల్ పరికరాల ఛార్జింగ్ కోసం ఎం ఈ సి 500. అతను బి కే టి టైర్ల నిర్వహణను, అలాగే విర్ట్‌జెన్ గ్రూపును కలుసుకున్నాడు మ మైనింగ్ పరిశ్రమకు వారి తాజా ఉత్పత్తులను అందించడాన్ని పరిశీలించాడు. తరువాత, అతను యు.ఎస్ ప్రభుత్వంలోని వివిధ అత్యున్నత స్థాయి అధికారులతో కూడా సమావేశమయ్యాడు, ఇందులో అరుణ్ వెంకటరామన్ (ప్రతినిధి బృందం నాయకుడు), గ్లోబల్ మార్కెట్స్ అసిస్టెంట్ సెక్రటరీ, శ్రీమతి ఒలిమర్ రివెరా నోవా, సీనియర్ పాలసీ అడ్వైజర్, శంతను సర్కార్, కమర్షియల్ స్పెషలిస్ట్, కార్నెలియస్ గ్యామ్ఫీ, ఇంటర్నేషనల్ ట్రేడ్ స్పెషలిస్ట్, డెరెక్ ష్లికీసెన్, గ్లోబల్ ఎనర్జీ సెక్టార్ లీడ్, ఎంఎస్ జాస్మిన్ బ్రాస్వెల్, గ్లోబల్ డిజైన్ మరియు కన్స్ట్రక్షన్ ట్రేడ్ స్పెషలిస్ట్. హైదరాబాదు రాష్ట్రంలో తమ గత అనుభవాల దృష్ట్యా తమకు వృత్తిపరమైన విశ్వాసం ఉందని, తెలంగాణ రాష్ట్రంలోకి ఏవైనా పెట్టుబడులను సులభతరం చేయాలనే ఆసక్తిని వ్యక్తం చేస్తూ, యుఎస్‌తో ఇరుపక్షాలు చాలా ఫలవంతమైన మార్పిడిని కలిగి ఉన్నాయి. మైనింగ్ ఇతర కార్యకలాపాలలో సుస్థిరత యొక్క ప్రాముఖ్యత, అరుదైన ఎర్త్ మెటల్ మైనింగ్ యొక్క పెరుగుతున్న ప్రాముఖ్యత, ఊహించే సమయంలో ఏర్పడే వ్యూహాత్మక భాగస్వామ్యాలు - యు ఎస్ ప్రతినిధి బృందం (మిస్టర్ అరుణ్ వెంకటరామన్)తో డిప్యూటీ సిఎం అనేక అంశాలను చర్చించారు. హైదరాబాద్‌లో కొత్త నాల్గవ నగరాన్ని నిర్మించడం, తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు వృద్ధి ఇంజిన్‌గా హైదరాబాద్ యొక్క ప్రాముఖ్యత, హైదరాబాద్‌లోని అమెరికన్ కంపెనీల సందర్భాన్ని తెలియజేసే అనేక సానుకూల అనుభవాలు రెండు దేశాల మధ్య వ్యూహాత్మక సహకారం యొక్క ఆవశ్యకత, ముఖ్యంగా ఇవ్వబడ్డాయి కొన్ని రోజుల క్రితం ఇరు దేశాల అధినేతల సమావేశాలు. అభివృద్ధిని ప్రోత్సహించే స్థిరమైన సాంకేతిక జోక్యాలకు ఇరుపక్షాలు కట్టుబడి ఉంటే భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని ఆయన విశ్వసించారు. మిస్టర్ వెంకటరామన్ పునరుద్ధరించిన భవిష్యత్ సహకారాల కోసం ఆశాభావం వ్యక్తం చేయడంతో సమావేశం సానుకూలంగా ముగిసింది.






# పండిత్ దీన్ దయాల్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషిచేయాలి

### ■ డాక్టర్ మల్లారెడ్డి





**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 25(నవభూమి ప్రతినిధి)** దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ బీజేపీ ఆధ్వర్యంలో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా స్వచ్ఛతాహిసేవ కార్యక్రమంలో భాగంగా బౌరంపేట్ సింహపురి కాలనీ ఎ బ్లాకు స్థలంలో బీజేపీ జిల్లా ఇంచార్జి అధ్యక్షులు రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డా ఎస్ మల్లారెడ్డి పాల్గొని మొక్కలు నాటడం జరిగింది వారు మాట్లాడుతూ కాలనీ వాసులకు భరోసా ఇస్తూ ఎలాంటి సమస్య వచ్చిన ఎల్లప్పుడూ అండగా ఉంటానని అవసరం ఐతే కాలనీ అభివృద్ధి కి ఎంపీ గారితో మాట్లాడి కేంద్రం ఎంపీ లార్డ్స్ నిధులు వచ్చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు జిల్లా కోశాధికారి పీసరి కృష్ణారెడ్డి,డి ప్రభాకర్ రెడ్డి, ప్రమోద్ కుమార్,డి సీతారాంరెడ్డి,సర్గారి సత్తిరెడ్డి, రాజేశ్వర్, విజయ్ కృష్ణమోహన్ రెడ్డి తదితర కాలనీ వాసులు పాల్గొన్నారు

# గొప్ప మహనీయుడు పండిత్ దీన్ దయాల్ డాక్టర్ మల్లారెడ్డి





**కుత్బుల్లాపూర్ , సెప్టెంబర్ 25:( నవభూమి ప్రతినిధి)** ప్రగతి నగర్ లో డాక్టర్ ఎంఆర్ఎఫ్ రాజు పార్లమెంటరీ కో కన్వీనర్ గారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ 108వ జయంతి కార్యక్రమామూలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా కన్వీనర్ ఎస్ మల్లారెడ్డి , అసెంబ్లీ కన్వీనర్ జెకె శేఖర్ యాదవ్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి విగ్నేష్ మాట్లాడుతూ వారి సేవలు గణనీయం వారు జనసం పార్టీ పార్టీ ఆవిర్భంలో కీలక పాత్ర పోషించి దేశవ్యాప్తంగా పార్టీని బలోపేతం చేస్తూ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ దేశంలో జరుగుతున్నటువంటి అన్యాయాన్ని ఎప్పటికప్పుడు ఎదిరిస్తూ హిందూ దేశంలో హిందుత్వాన్ని కాపాడుతూ ఆనాటి ప్రభుత్వాలను వ్యతిరేకిస్తున్నటువంటి గొప్ప మహనీయుడు అని కొనియాడారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు అధ్యక్షులు బిక్షపతి యాదవ్ గారు నరేంద్ర చౌదరి గారు ప్రసాద్ రాజుగారు నాగరాజు, సుమన్ రావు గారు గారు శిల్పా రెడ్డి గారు భార్గవి గారు శివానంద గారు తదితరులు పాల్గొన్నారు

# బీసీ కమిషన్‌ను అభినందించిన సీఎం రేవంత్‌రెడ్డి







**హైదరాబాద్, సెప్టెంబర్ 25, నవభూమి ప్రతినిధి**–బుధవారం నాడుతెలంగాణ రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ జి నిరంజన్ సభ్యులు శ్రీరాములు జయప్రకాష్ తిరుమలగిరి సురేందర్ శ్రీమతి భాగ్యలక్ష్మి కమిషన్ అసిస్టెంట్ సెక్రటరీ సతీష్ కమిషన్ చైర్మన్ పిఎ జి శ్రీనివాస్ ముఖ్యమంత్రిని కలిసిన సందర్భంగా ప్రత్యేకంగా చైర్మన్ తన వ్యక్తిగత సహాయకులు జి శ్రీనివాస్, అసిస్టెంట్ సెక్రటరీ సతీష్‌ని ముఖ్యమంత్రి కి పరిచయం చేయడం జరిగింది కమిషన్‌లో ఎంతో అనుభవం ఉన్న వీరిద్దరిని ఈ సందర్భంగా వారు ముఖ్యమంత్రి అభినందించడం జరిగింది

## భవన నిర్మాణ కార్మికులకు
# పదివేల ఆర్థిక సాయం ప్రభుత్వం అందించాలి






**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 25:(నవభూమి ప్రతినిధి)** ఐఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్ జగద్గుగిరిగుట్ట వరుసగా కురుస్తున్న వర్షాల వలన భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి లేక పని దొరకక పస్తువులు ఉంటున్నారని భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ కార్డు ఉన్న కార్మికులకు ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు హైదరాబాద్ నగరంలో భవన నిర్మాణ కార్మికుల షెడ్యూల్ ఏర్పాటు చేసి కనీస వసతులు కల్పించాలని ఎండలో ఎండుతూ వానలో తడుస్తూ జీవనం కొనసాగిస్తున్నభవనిర్మాకార్మికులకుఅండగా నిలబడాలని కోరారు కుత్బుల్లాపూర్ లో వివిధ భవ నిర్మాణ కార్మికుల అడ్డాలను ఐ ఎన్ టి సి బృందం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్ ఐఎన్టీయూసీ కుత్బుల్లాపూర్ నియోజక వర్గం అధ్యక్షులు ఏం జనార్ధన్ ఐ ఎన్ టి యుసి బృందం అడ్డాలు తిరిగి తెలుసుకున్నారు రోడ్డు వైడింగ్ పేరుతో గత 30 సంవత్సరాల నుండి షాపూర్ నగర్ లో ఉన్న భవనిర్మాణ కార్మికుల అడ్డలను తొలగించడం దారుణమని ప్రత్యామ్ చూపించాలని ప్రభుత్వాన్ని కోరారు హైదరాబాదులో లక్షలాది మంది భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను సమగ్ర అవగాహన చేసి జాతీయ అధ్యక్షులు అంబటి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారినికలిసివివరించనున్నమని అన్నారు గత ప్రభుత్వం సంక్షేమ బోర్డులోని నిధులను కాజేసిందని సంక్షేమ బోర్డు ద్వారా కార్మికులను ఆదుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు చంద్రయ్య మొగులయ్య ఆరోగ్య రెడ్డి యాదగిరి కమలమ్మ తదితరులు పాల్గొన్నారు

## తాము హైదరాబాద్ నగరాన్ని
# మురుగు నీటి రహిత నగరంగా మార్చే ప్రయత్నం చేశాం

- **మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు**
- **కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ ఎస్టిపిని సందర్శించిన కేటీఆర్, ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ పార్టీ నాయకుల బృందం**





**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 25, (నవభూమి ప్రతినిధి) :** గత. బి ఆర్ ఎస్ ప్రభుత్వం హైదరాబాద్ నగరాన్ని పూర్తి మురుగు నీటి రహిత నగరంగా మార్చే ప్రయత్నం చేశామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. బుధవారం కూకట్ పల్లి నియోజకవర్గంలోని ఫతేనగర్ ఎస్టిపిని ఆయనతో పాటు ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ పార్టీ నాయకుల బృందం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కెటీఆర్ మాట్లాడుతూ ఎస్టిపిల సందర్శనల్లో ఇది మొదటి అడుగు మాత్రమేనని, మిగిలిన ఎస్టిపిలను కూడా ఎక్కడికక్కడ ఎస్ టి పి ల నిర్మాణం జరుగుతున్న ప్రాంతాలను సందర్శిస్తామన్నారు. హైదరాబాద్ నగరంలోని 94 శాతం స్వచ్ఛమైన నీరు మూసికి వెళ్తున్నప్పుడు..మూసి నీటిని శుద్ధి చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. 100 శాతం మురుగునీటి శుద్ధి జరిగిన తర్వాత మూసి ప్రాజెక్టు కోసం లక్షన్నర కోట్లు ఖర్చు పెట్టాల్సిన అవసరం ఏమున్నదన్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి మంత్రులు, ప్రభుత్వం 50 వేల కోట్లు, 70,000 కోట్లు, రూ.150,000 కోట్లు అంటూ పూటకో మాట మాట్లాడుతున్నారని విమర్శించారు. ఈ మూసీ నది ప్రక్షాళన పైన అనేక అవినీతి తాలూకు అనుమానాలు వస్తున్నాయని, గత ప్రభుత్వం ముఖ్యమంత్రి నాయకత్వంలో వడ్డించిన విస్తరిలాగా హైదరాబాద్ ను అందించిందని గుర్తు చేశారు. హైదరాబాద్ నగరంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టలేం అనే సమాచార రహిత మాటల్ని ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతున్నారన్నారు. అదే నిజమైతే మూసీ నది నుంచి తొలగించే పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఎట్లా ఇస్తామని చెప్తున్నారని నిలేశారు. మేము హైదరాబాద్ ఫార్మసిటీ కోసం భారీగా భూమిని సేకరించి సిద్ధంగా ఉంచితే అది రద్దు అంటూ పూటకో మాట అబద్ధాలు ఆడుతున్నారని అన్నారు. హైదరాబాద్ నగరంలో మురికి నీటి శుద్ధిని పూర్తి చేసిన తర్వాత అదే అంశం పేరుతో మరో నాటకానికి తెరలేపారన్నారు. గతంలో మా ప్రభుత్వం చేసిన పనులనే మళ్లీ మళ్లీ చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సూచించారు. ఈ పబ్లిసిటీ స్టంట్ లు మానేసి ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు పెన్షన్లను డబుల్ చేయాలని, తులం బంగారం, మహిళలకు రూ.2500, రైతులకు రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం చేసిన మంచి పనులను ప్రజలు గుర్తిస్తారని తెలిపారు. గతంలో మేము ప్రారంభించిన ఈ ఎస్ టి పి ల నిర్మాణం లో పనుల వేగం తగ్గిందన్నారు. అన్ని సిద్ధంగా ఉన్నా, ప్రాజెక్టుని వేగం తగ్గించే ప్రయత్నం చేస్తుందన్నారు. రాష్ట్రంలో పెద్దలకు ఒక న్యాయం, పేదలకో న్యాయం నడుస్తుందన్నారు. ముఖ్యమంత్రి సోదరులకు ఒక న్యాయం పేదలకు మరొక న్యాయం నడుస్తుందన్నారు. హైదరాబాద్ నగరంలో ఎక్కడ పేదల ఇల్లు కూలకొట్టినా, హైదరాబాద్ నగరంలో మేం కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని కోరారు. త్వరలోనే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు కార్యచరణ ప్రకటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మెహమూద్ అలీ, ఎమ్మెల్యేలు సబిత ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, కృష్ణారావు, మాగంటి గోపీనాథ్, మర్రి రాజశేఖర్ రెడ్డి, కేపీ వివేకానంద్, బండారు లక్ష్మారెడ్డి, సుధీర్ రెడ్డి, ముఠాగోపాల్, పద్మారావు గౌడ్, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ శిరీష సత్తూర్





**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 25, (నవభూమి ప్రతినిధి) :** నూతనంగా ఎన్నికైన టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ గౌడ్‌ని బుధవారం శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ కూన సత్యం గౌడ్, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శిరీష సత్తూర్ లు మర్యాదపూర్వకంగా వారి నివాసంలో కలిశారు. అనంతరం పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. శేర్లింగంపల్లి నియోజకవర్గంలో రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలపరచాలని కోరినట్లు డాక్టర్ శిరీష సత్తూర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నవీన్ కుమార్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, గాయత్రి, మధు, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# స్వయం సహాయక సంఘాలకు ఉపాధి అవకాశాలు

## శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి




**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 25:** స్వయం సహాయక సంఘాలకు ఉపాధి కల్పించడానికి క్యాంటీన్ లు ఏర్పాటు చేయాలని శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ ఆర్.ఉపేందర్ రెడ్డి ఆదేశించారు.

ఇందిర మహిళ శక్తి స్కీమ్ లో భాగంగా స్వయం సహాయక సంఘాలకు ఉపాధి అవకాశాలు కల్పించటానికి శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని ప్రధాన జంక్షన్లు, పార్కులలో క్యాంటీన్లు ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఇందిరా మహిళా శక్తి పాలసీ పేరుతో మహిళా పారిశ్రామికవేత్తలకు సాధికారత కల్పించడం కోసం జిహెచ్ఎంసి అర్బన్ కమ్యూనిటీ డెవలప్మెంట్ అడిషనల్ కమీషనర్ చంద్రకాంత్ రెడ్డి, ఇతర అధికారులతో కలిసి బుధవారం జోన్ మీటింగ్ హాలులో జడ్సీ సమావేశం నిర్వహించారు. అన్ని సర్కిల్ కార్యాలయాల ఆవరణల్లో క్యాంటీన్లు ప్రారంభించడానికి పనులు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా అధికారులకు జోనల్ కమీషనర్ పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో శేరిలింగంపల్లి సర్కిల్-20 డిప్యూటీ కమీషనర్ పి.ముకుంద్ రెడ్డి, యూసుఫ్ గూడ సర్కిల్-19 డిప్యూటీ కమీషనర్ జకియా సుల్తానా, ఫైనాన్షియల్ అడ్వైజర్ సుధాకర్, అకౌంట్స్ ఎగ్జామినర్ విజయ్ కుమార్, అన్ని సర్కిళ్ల ప్రాజెక్టు విభాగం అధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రైతులకు సాయిల్ హెల్త్ కార్డులు పంపిణీ

**గుండాల సెప్టెంబర్ 25 నవభూమి:** గుండాల మండల కేంద్రంలో రైతు వేదిక వద్ద వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు సాయిల్ హెల్త్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రైతులు తమ పొలాల్లో మట్టి నమూనా పరీక్షలు నిర్వహించారు.

# అధికారులు పనిచెయ్యరు- ప్రజలు చేస్తే కూల్చేస్తారు,

- సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్
- రోడ్డు సమస్య పరిష్కారించకుఃటే గాజుల రామారం మున్సిపల్ కార్యాలయాన్నీ ముట్టడిస్తాం
- వర్షాకాలంలో ఛిద్రమైనా రోడ్డులు









**కుత్బుల్లాపూర్ , సెప్టెంబర్ 25: (నవభూమి ప్రతినిధి)** గాజులరామారండివిజన్, రావినారాయణ రెడ్డి నగర్ లో గత నెల లో కురిసిన వర్షాలకు అక్కడి చెరువులు,క్వారీలు కబ్జాలకు గురికావడం వల్ల నీరు రోడ్లపై చేరడమేకాకుండా,లోతుగాఉన్నగల్లీలోనేటికీవరదలాప్రవహిస్తుండటంతో రోడ్డుపై పాకూరు చేరి అనేక మంది గాయాలు కావటం జరగటం వల్ల ప్రజలే నీరు వెళ్ళడానికి కొద్దిగా మరమత్తులు చేసుకుంటే వచ్చి మునిసిపల్ వాళ్లు కులగొట్టడం,ఏ ఈ ని అడిగితే మాకు తెలియకుండా జరిగిందని అనడం హాస్యాస్పదమని అన్నారు.గత నెలలో మునిసిపల్ డిప్యూటీ కమీషనర్ మల్లారెడ్డి సమస్యను చూసి పరిష్కరిస్తామని చెప్పి ఇంతవరకు పరిష్కరించలేదని చిన్న సమస్యను పరిష్కరించడానికి ఎన్ని నెలల కావాలని ప్రశ్నించారు. అధికారుల నిర్లక్ష్యం ప్రజల మధ్య గొడవలకు దారితిస్తుందని ఎద్దేవా చేశారు. అధికారుల పని తీరు ఈ ప్రభుత్వం పై ప్రజలో వ్యతిరేకత తీసుకువస్తుందని ఇలాంటి అధికారులను ప్రభుత్వం గుర్తించి నిరంతరం నిఘా పెట్టాలని డిమాండ్ చేశారు. మునిసిపల్ డిప్యూటీ కమీషనర్ మల్లారెడ్డి ని ఫోన్ ద్వారా సంప్రదిస్తే ఫోన్ లిఫ్ట్ చెయ్యట్లేదని,అలాంటి అధికారి ప్రజల సమస్యలను ఎలా పరిష్కరిస్తారని అన్నారు. ఇప్పటికైనా పరిష్కరించకపోతే ప్రజలతో మునిసిపల్ కార్యాలయం ఎదురుగా ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ సందర్భంగా స్థానికులే మళ్ళీ రోడ్డును శుభ్రం చేసుకొని నీటిని మల్లించారు.ఈ కార్యక్రమంలో బస్తి వాసులు శ్రీనివాస్, శ్రీహరి,స్వామి, వరలక్ష్మి, మాధవి, ప్రమీల, శోభ, మిన్నె, తదితరులు పాల్గొన్నారు

# మా వాటా మాకు రావాల్సిందే

- ముఖ్యఅతిథి టీపీసీసీ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్
- సభాధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ జాతీయ అధ్యక్షులు



**నవభూమి ప్రతినిధి ఎల్బీనగర్-** బేగంపేట్ టోల్ ప్లాజా హెూటల్లో బీసీల కులగనన రౌండ్ టేబుల్ సమావేశం మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ బీసీల కుల గణన ప్రక్రియ పూర్తి అయిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ఉంటుంది అని తెలియజేశారు మన దేశ ప్రతిపక్ష యువ నాయకుడు రాహుల్ గాంధీ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు జోడో యాత్రలో బీసీలకు ఎస్సీ ఎస్టీలకు జరుగుతున్న అన్యాయాల గురించి పూర్తిగా సేకరించినైనది అతను సానుకూలంగా స్పందించి బీసీల కుల గనులకు మేము సిద్ధంగా ఉన్నాము అని వాపోయారు తెలంగాణ రాష్ట్ర పీసీసీ బీసీలకు కేటాయించి వారి గొప్పతనాన్ని చాటుకున్నారు ఈ అంశాన్ని గమనించిన బిజెపి ఆర్ఎస్ఎస్ ద్వారా బీసీల కుల గణన మేము చేపడతాము అని చెబుతున్నారు

జాజుల శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీలకు 46% వాటా దక్కేంతవరకు ఉద్యమం ఆగదు అని తెలియజేశారు ప్రభుత్వం తరఫున మన బీసీ నాయకుడు టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ వచ్చి పూర్తి హామీలు ఇచ్చినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేశారు మాజీ పీసీసీ హనుమంతరావు మాట్లాడుతూ దేశానికి కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ అతని సారథ్యంలో బీసీలకు పూర్తి న్యాయం జరుగుతుందని నేను భావిస్తున్నాను ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షులు ఐల వెంకన్న బాలరాజు గౌడ్ కుందాల గణేష్ చారి కౌలే జగన్నాథం ప్రొఫెసర్ బాగయ్య బీసీ కళా మండలి అధ్యక్షులు రామలింగం తదితరులు పాల్గొన్నారు

# హిమాయత్ సాగర్‌ను పరిశీలించిన మేయర్ లతా ప్రేమ్ గౌడ్

**రాజేంద్రనగర్ సెప్టెంబర్ 25(నవభూమి ప్రతినిధి)** తెలంగాణలో కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు అతలాకుతులం అవుతున్న నేపథ్యంలో నగరంలోని జంట జలాశలకు భారీ ఎత్తున వరద నీరు చేరడంతో హిమాయత్ సాగర్ నిండుకుండలా కనిపిస్తోంది. ఈ సందర్భంగా బండ్లగూడ జాగిర్ కార్పొరేషన్ మేయర్ లతా ప్రేమ్ గౌడ్ సందర్శించి పరిశీలించారు. ఎగువ ప్రాంతం నుండి భారీ ఎత్తున వరద నీరు చేరడంతో, ఫుల్ ట్యాంక్ లెవెల్ కు ఒక ఇంచు మాత్రమే మిగిలి ఉండడంతో నీటిని దిగువకు ఏ సమయంలోనైనా విడుదల చేయవచ్చని మేయర్ లతా ప్రేమ్ గౌడ్ తెలిపారు. దిగువన ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎప్పటికప్పుడు నీటి ప్రవాహాన్ని పరిశీలించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె కోరారు.



# వరూధిని విరహం పోస్టర్ ఆవిష్కరణ



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 25 (నవభూమి ప్రతినిధి)** అల్లసాని పెద్దన రచించిన మనుచరిత్ర అనే ప్రబంధం నుండి తీసుకున్న వరూధిని ప్రవరాఖ్యుల ప్రణయ సన్నివేశాన్ని గేయ రూపంలో వరూధిని విరహం పేరున ప్రముఖ కవి పెసరు లింగారెడ్డి రచించిన ఈ పాటను ప్రముఖ జానపద గాయకులు శిరీష, బొడ్డు దిలీప్ లు ఆలపించగా ప్రవీణ్ కాయితోజు స్వరకల్పన చేసి చక్కటి సంగీతాన్ని అందించారు. ఈ జానపద గీతం పోస్టర్ ను ప్రముఖ ఆర్షకవి ఆచార్య మసన చెన్నప్ప చేతులమీదుగా గూగుల్ మీట్ వేదికగా బుధవారం ఆవిష్కరణ జరిగింది. కేరళ మరియు కర్ణాటక రాష్ట్రాల సరిహద్దుల్లో ఉన్న సుందరమైన ప్రాంతాల్లో పాటను చిత్రీకరించడం జరిగిందని.యూ ట్యూబ్ స్టార్స్ ప్రియా శర్మ, శ్రీకాంత్ నాయక్ వరూధిని - ప్రవరాఖ్యుల పాత్రలను పోషించి, తమ సహజ నటనతో ఆకట్టుకున్నారని, "మనం ఛానల్ " ద్వారా యూట్యూబ్‌లో త్వరలో ఈ జానపద గీతం విడుదల కానుందని రచయిత పెసరు లింగారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ కవి పోరెడ్డి రంగయ్య అధ్యక్షత వహించగా మసన చెన్నప్ప ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇంకా ఈ కార్యక్రమంలో రచయిత పెసరు లింగారెడ్డితో పాటు మేడ్చల్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్, సివి శ్రీనివాస్, శంకర్, పావని, ఈ పాటకోసం పనిచేసిన పలువురు సాంకేతిక నిపుణులు, ప్రభృతులు పాల్గొన్నారు.

# ప్రణిత్ ఆంటిలియా హ్యాండ్ నుంచి రోడ్డు ఇవ్వాలి

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 25(నవభూమి ప్రతినిధి)** ,మల్లంపేట గ్రామంలో ఓల్డ్ హైదరాబాద్ రోడ్డు కోసం హెచ్ఎండిఏ కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. దీనిపై అధికారులు ఐటిసి భద్రాచలం కంపెనీ నుండి రింగ్ రోడ్ ఎగ్జిట్ వరకు సిసి రోడ్డు నిర్మాణం చేయాలనుకున్నారు దీనికి రోడ్డు డైవర్షన్ కావాలి ప్రణీత్ హ్యాండ్ ఏరియా నుండి రోడ్డు ఇవ్వగలరని కోరుచున్నాము ఎందుకంటే ప్రణీత్ ఆంటీలియా నుండి వచ్చే డ్రైనేజీ వాటర్ మొండికుంట చెరువు నుండి కొత్త కుంట చెరువులోకి రావడం జరిగింది పక్కనే ఉన్న గవర్నమెంట్ స్కూల్ లో 600 నుండి 700 వరకు స్కూల్లో విద్యార్థులు చదువుకుంటున్నారు ఏదైతే ప్రణీత్ ఆంటీల డ్రైనేజీ రావడం వలన స్కూల్లో పిల్లలకు మలేరియా టైఫాయిడ్ జరాలు వచ్చే అవకాశం ఉంది కాబట్టి డ్రైనేజీ వాటర్ కొత్తగుంట చెరువులోకి రానివ్వకుండా ఆపగలరని దుండిగల్ మున్సిపల్ కమిషనర్ ను కోరారు. దయచేసి మురికిని ఆపగలరని మల్లంపేట గ్రామ ప్రజల తరఫున కోరుచున్నాము

# ఘనంగా దీన్ దయాళ్ జయంతి

**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :** పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను బుధవారం ఆర్ కే నగర్ లో బిజెపి సీనియర్ నాయకుడు వి రాంబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దీన్ దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు వి రాంబాబు తో పాటు మాజీ కౌన్సిలర్ గౌలికర్ ఆనంద్, ప్రభు గుప్తా, సునీల్ యాదవ్, వేణు యాదవ్, లక్ష్మయ్య పాల్గొన్నారు.



## సర్వోటెక్ పవర్ సిస్టమ్స్ లిమిటెడ్

# బోర్డు ప్రమోటర్‌కు కన్వర్టబుల్ వారెంట్ల జారీల ఆమోదం

**హైదరాబాద్, 25 సెప్టెంబర్ (నవభూమి):** భారతదేశపు అతిపెద్ద ఈ.వి ఛార్జర్ తయారీదారు అయిన సర్వోటెక్ పవర్ సిస్టమ్స్ లిమిటెడ్, 23 సెప్టెంబర్ 2024న జరిగిన తన బోర్డు సమావేశంలో, రూ. 58,50,000 కన్వర్టిబుల్‌ను జారీ చేయడానికి ఆమోదించినట్లు ప్రకటించింది. 167.40 ఒక్కో షేరు, మొత్తం రూ. కంపెనీ ప్రమోటర్ అయిన సారిక భాటియాకు 97.93 కోట్లు. ఇటీవల, కంపెనీ బెంగళూరు ఎలక్ట్రిసిటీ సప్లై కంపెనీ లిమిటెడ్ (బెస్కాం) నుండి 11 బిసి ఫాస్ట్ ఈ.వి ఛార్జింగ్ స్టేషన్‌లను నిర్మించడానికి గణనీయమైన ఒప్పందాన్ని పొందింది. ఈ ఒప్పందంలో కర్నాటక అంతటా 11 ప్రాంతీయ రవాణా కార్యాలయం (ఆర్టీవో) ప్రాంగణంలో సర్వోటెక్ పబ్లిక్ ఎలక్ట్రిక్ వెహికల్ ( ఈ.వి) ఛార్జింగ్ స్టేషన్‌లను ఇన్‌స్టాల్ చేస్తుంది. ఈ ప్రాజెక్ట్ ఎలక్ట్రిక్ వాహనాల కోసం ఛార్జింగ్ అవస్థాపనను గణనీయంగా పెంచుతుంది, కర్నాటకలోని వివిధ ప్రాంతాలలో ఈ.వి యజమానులు తమ వాహనాలను ఛార్జ్ చేయడానికి మరింత సౌకర్యవంతంగా ఉంటుంది.

సర్వోటెక్ ప్లానింగ్ మరియు డిజైన్ నుండి ఫైనల్ ఇన్‌స్టాలేషన్ వరకు మొత్తం ప్రాజెక్ట్ ఎగ్జిక్యూషన్‌ను నిర్వహిస్తుంది. ప్రతి ఆర్టీవో స్థానంలో ఈ.వి ఛార్జింగ్ స్టేషన్‌ల ఇన్‌స్టాలేషన్ కోసం సమగ్ర ప్రణాళికను అభివృద్ధి చేయడం, సరైన ప్లేస్‌మెంట్ మరియు సామర్థ్యాన్ని నిర్ధారించడం ఇందులో ఉంది. ఖచ్చితమైన భద్రత మరియు పనితీరు ప్రమాణాలకు అనుగుణంగా అధిక-నాణ్యత ఛార్జింగ్ స్టేషన్‌లు తయారు చేయబడతాయి , పరీక్షించబడతాయి మరియు తనిఖీ చేయబడతాయి. అదనంగా, సర్వోటెక్ వారంటీ మద్దతును అందిస్తుంది మరియు అవసరమైన అన్ని విద్యుత్ కనెక్షన్లు మరియు విద్యుత్ సరఫరా ఏర్పాట్లను నిర్వహిస్తుంది. ఇంతకుముందు, కంపెనీ 12 ఈ.వి ఛార్జింగ్ స్టేషన్‌లను ఇన్‌స్టాల్ చేయడానికి ఏజెన్సీ ఫర్ న్యూ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీ రీసెర్చ్ అండ్ టెక్నాలజీ (ఏ ఎన్ ఈ ఆర్ టి), డిపార్ట్‌మెంట్ ఆఫ్ పవర్, గవర్నమెంట్ నుండి గణనీయమైన కాంట్రాక్టును పొందింది. కేరళకు చెందినది. ఈ ఒప్పందం ప్రకారం సర్వోటెక్ కేరళ మోటార్ వెహికల్ డిపార్ట్‌మెంట్ యొక్క వివిధ ప్రదేశాలలో 30 కె. డబ్ల్యూ ఫాస్ట్ డి సి ఈవి ఛార్జర్‌లతో 12 ఎలక్ట్రిక్ వెహికల్ ( ఈ.వి) ఛార్జింగ్ స్టేషన్‌లను నిర్మించాలి. ఈ కాంట్రాక్ట్‌లో సర్వోటెక్ సరఫరా చేయడం, ప్రారంభించడం ఈ.వి ఛార్జింగ్ స్టేషన్‌ల నిర్మాణం ఉంటుంది.

## వన్ పాయింట్ వన్ సొల్యూషన్స్ లిమిటెడ్

# ప్రముఖ స్వీడిష్ కంపెనీతో ప్రధాన ఒప్పందం

**హైదరాబాద్, 25 సెప్టెంబర్(నవభూమి):** టెక్నాలజీ-ఎనేబుల్డ్ బిజినెస్ ప్రాసెస్ మేనేజ్‌మెంట్ (బిపిఎం) సేవల్లో ప్రముఖ ప్రొవైడర్ అయిన వన్ పాయింట్ వన్ సొల్యూషన్స్ లిమిటెడ్, ప్రముఖ పబ్లిక్ లిస్టెడ్ స్వీడిష్ కంపెనీతో గణనీయమైన కాంట్రాక్ట్ విజయాన్ని ప్రకటించింది. ఈ భాగస్వామ్యం గ్లోబల్ మార్కెట్లో కంపెనీ యొక్క పెరుగుతున్న ఉనికిని నొక్కి చెబుతుంది, ఇది అగ్రశ్రేణి సాంకేతిక పరిష్కారాలను అందించడంలో దాని నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. స్వీడన్, ఇండియా మరియు యునైటెడ్ స్టేట్స్‌తో సహా విస్తారమైన అంతర్జాతీయ పాదముద్రతో క్లయింట్, దాని విస్తృతమైన సాంకేతిక సామర్థ్యాల కోసం వన్ పాయింట్ వన్ సొల్యూషన్స్‌ను గుర్తించింది. క్లయింట్ కంపెనీకి మూడు ప్రధాన అభివృద్ధి ప్రాజెక్టులను అప్పగించారు, వన్ పాయింట్ వన్ సొల్యూషన్ వారి కార్యకలాపాలను స్కేల్ చేసే సామర్థ్యంపై వారి విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుంది.కస్టమర్ స్పెసిఫికేషన్ అప్లికేషన్ (సి ఎస్ ఏ): డిపార్ట్‌మెంట్లలో టిక్కెట్ మేనేజ్‌మెంట్‌ను క్రమబద్ధీకరించడానికి, అతుకులు లేని కమ్యూనికేషన్‌ను ఎనేబుల్ చేయడానికి మరియు సమగ్ర నాలెడ్జ్ రిపోజిటరీని రూపొందించడానికి ఒక బలమైన ప్లాట్‌ఫారమ్ రూపొందించబడింది. పేరోల్ మేనేజ్‌మెంట్ ప్లాట్‌ఫారమ్: పేరోల్ డేటా మేనేజ్‌మెంట్ కోసం ఒక సమగ్ర పరిష్కారం, ఇది సురక్షితమైన వినియోగదారు యాక్సెస్ మరియు పేరోల్ సమాచారం యొక్క సమర్థవంతమైన ప్రాసెసింగ్‌ను నిర్ధారిస్తుంది.ఇండస్ట్రియల్ ఫ్లో హీటర్ కోసం యూజర్ ఎక్స్‌పీరియన్స్ యాప్: నిర్ణయాత్మక ప్రక్రియలను మెరుగుపరచడం ద్వారా డేటాను ప్రభావవంతంగా విజువలైజ్ చేయడానికి మరియు మానిప్యులేట్ చేయడానికి వినియోగదారులను అనుమతించే ఇంటరాక్టివ్ అప్లికేషన్. వన్ పాయింట్ వన్ సొల్యూషన్స్ లిమిటెడ్ చైర్మన్ %డ% మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ అక్షయ్ ఛబ్రా మాట్లాడుతూ, "ఈ ఒప్పందం మా విస్తరణ వ్యూహంలో కీలక ఘట్టాన్ని సూచిస్తుంది. యూఎస్. మార్కెట్ అవకాశాలతో పరిపక్వం చెందింది మరియు మా ఇటీవలి నిశ్చితార్థాలు అనేక అవకాశాల నుండి బలమైన ఆసక్తిని ప్రదర్శించాయి. ఈ భాగస్వామ్యంతో, మా క్లయింట్‌లకు గణనీయమైన విలువను అందించడానికి సాంకేతికత మరియు కస్టమర్ సేవలో మా నైపుణ్యాన్ని ఉపయోగించుకోవడానికి మేము సిద్ధంగా ఉన్నాము. ఈ ప్రాజెక్ట్‌ల ద్వారా మేము అందించే వినూత్న పరిష్కారాల గురించి మేము సంతోషిస్తున్నాము. వన్ పాయింట్ వన్ సొల్యూషన్స్ దాని గ్లోబల్ ఉనికిని బలోపేతం చేయడం కొనసాగిస్తున్నందున, విభిన్న పరిశ్రమలలో మా క్లయింట్‌ల అభివృద్ధి చెందుతున్న అవసరాలను తీర్చే అత్యాధునిక పరిష్కారాలను అందించడానికి మేము కట్టుబడి ఉన్నాము.

# పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత

■ దమ్మాయిగూడ కమిషనర్ ఎ. నాగమణి





**కీసర సెప్టెంబర్ 26,(నవభూమి న్యూస్):** దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలో "స్వచ్ఛత హి సేవ-2024 కార్యక్రమంలో భాగంగా రాజీవ్ గృహకల్ప కాలనీలోని 1,2,3వ వార్డులో బుధవారం దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ ఎ.నాగమణి,చైర్ పర్సన్ ప్రణీత శ్రీకాంత్ గౌడ్ లు కలసి స్వచ్ఛత హి సేవ-2024 కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆర్జీకె లోని బ్లాక్ లలోనీ చెత్తను పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి తెలియజేస్తూ శుభ్రం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ..గ్రామ, పట్టణ ప్రాంతాల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని,తడి చెత్త, పొడి చెత్తలను వేరు చేయడంపై అవగాహన సదస్సు ను నిర్వహించి స్థానిక ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరించారు. అంతరం కాలనీలోని ప్రపంచ మేధావి, భారతరత్న డాక్టర్ అంబేద్కర్,బాబు జగ్జీవన్ విగ్రహాల సమీపంలోని పిచ్చి మొక్కలు, ప్లాస్టిక్ వ్యర్థాలను శుభ్రం చేయడం జరిగింది. అనంతరం ప్లాస్టిక్ వాడకం ద్వారా వచే అనర్థాల గురించి వివరించడం జరిగింది. "స్వచ్ఛత హి సేవ-2024 "లో భాగంగా నాసిన్ చెరువులో వినాయకుడి నిమజ్జనంలో ఏర్పడిన వ్యర్థ పదార్థాలను తొలగించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ ఎ.నాగమణి, స్థానిక కౌన్సిలర్స్ నాను నాయక్,నాగాయపల్లి సుజాత శ్రీని, స్థానిక ప్రజాప్రతినిధులు,కాలనీ వాసులు, మహిళా సంఘాల ఆర్పిలు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఫిలిప్స్ సర్టిఫైడ్ డే లాంగ్ క్లినికల్ సింపోజియం స్లీప్, రెస్పిరేటరీ కేర్లో కొత్త మూలాలు - ప్రెసిషన్ కేర్తో







**ఖైరతాబాద్ సెప్టెంబర్ 25 (నవభూమి ప్రతినిది)** వాల్యూ పార్టనర్ ఫిలిప్స్ నుండి సర్టిఫికేషన్‌తో శిక్షణ (క్లినికల్ సింపోజియా) , సెప్టెంబర్ 25న హెూటల్ ప్లాజా బేగంపేట్‌లో ఉదయం ఒక రోజు సుదీర్ఘ కార్యక్రమంగా నిర్వహించబడుతుంది. రాకేష్ బుసమ్ మేనేజర్ ఎ పి, టి ఎస్ ఫిలిప్స్ ఇండియా లిమిటెడ్,ఫిలిప్స్,సర్టిఫైడ్ డే లాంగ్ క్లినికల్ సింపోజియం స్లీప్ , రెస్పిరేటరీ కేర్‌లో కొత్త మూలాలు – ప్రెసిషన్ కేర్‌తో ప్రారంభిద్దాం ది ప్లాజా హెూటల్, బేగంపేట, హైదరాబాద్ జరిగినది మేము సింపోజియాలో ఏమి కవర్ చేస్తాము?ఎన్ ఐ ఇ, స్లీప్ థెరప్యూటిక్ పరికరం, పేషెంట్ ఇంటర్‌ఫేస్‌ల ప్రాథమిక అంశాలు.స్లీప్ థెరప్యూటిక్ డివైస్ పోర్ట్‌ఫోలియో, థెరపీ అథెరెన్స్ అల్గారిథమ్స్.అధునాతన ఎన్కేతికతలుకేసు ఆధారిత చర్చ కనెక్టివిటీ డ్రీమ్ మ్యాపర్ యాప్ వాక్ త్రూమరింత సమాచారం కోసం సంప్రదించండి: రాకేష్ బుసమ్ ఆ ఎస్ మం ఎపి టి ఎస్ విష్ణు వర్ధన్ రెడ్డి ZSM సౌత్

# 19 చెరువులు సర్వే చేయించాలని మత్స్యకారుల సంఘం వివిధ శాఖల అధికారులను వినతి పత్రం అందజేత

## సిఎం,జి.హెచ్ఎంసీ, అధికారులకు వినతిపత్రం, కబ్జా దారులు నుంచి చెరువులను రక్షించాలి



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 25(నవభూమి ప్రతినిధి)**,గా,జులరామారం పరిధిలోని చెరువులు చాలావరకు కబ్జాలకు గురి కావడంతో చేపలు పట్టేందుకు వీలు కాకుండా ఉంది. పైగా కబ్జాదారులు మత్స్యకారులను చెరువులోకి రానివ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారు. దీంతో గాజులరామారం పరిధి మత్స్యకారుల సంఘం అధ్యక్షులు యాదగిరి ఆధ్వర్యంలో చెరువులను పరిరక్షించాలని ప్రజా పాలన, జిహెచ్ఎంసి, అధికారులతో పాటు ముఖ్యమంత్రి పేచీ లో వినతి పత్రం ఇచ్చారు.ముఖ్యంగా పరికిచెరువు, పెద్ద చెరువు, బంధం చెరువు, చింతలచెరువు, రామన్ చెరువు లు కబ్జాలకు గురి అయ్యాయని వాటిని సర్వే చేసి చెరువులను రక్షించి మత్స్యకారుల ఉపాధికి దోహదం చేయాలని కోరారు. మత్యకారుల సంఘం అధ్యక్షులు యాదగిరి తో పాటు ఇతర సభ్యులు ఉన్నారు .

## రవాణా శాఖలో అధికారులు

# రెవెన్యూ జనరేట్‌పై దృష్టి సారించాలి

- స్కూల్ బస్సుల ఫిట్నెస్ పై నిరంతర తనిఖీలు నిర్వహించాలి
- ఇసుక,ఫ్లై యష్‌ల ఓవర్ లోడింగ్‌పై వేయింగ్ మిషన్‌లతో చెక్ చేయాలి
- రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి
- స్క్రాప్ పాలసీ పై వివిధ రాష్ట్రాల్లో రవాణా శాఖ అధికారులు అధ్యయనం చేసిన సమగ్ర నివేదిక అందజేత





**హైదరాబాద్ నవభూమి బ్యూరో :** రాష్ట్రంలో రవాణా శాఖలో లక్ష్యానికి అనుగుణంగా ఆదాయ మార్గాలను పెంచేందుకు ఎన్ఫోర్స్మెంట్ పెంచాలని రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు సెక్రటేరియట్ లోని కాన్ఫరెన్స్ హల్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ రవాణా శాఖ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు సమావేశంలో రవాణా ప్రిన్సిపల్ సెక్రటరీ వికాస్ రాజ్ ,రవాణా శాఖ కమిషనర్ ఇలంబత్రి,జాయింట్ ట్రాన్స్పోర్ట్ కమిషనర్లు రమేష్ , మమత లు పాల్గొన్నారు గతంలో ముఖ్యమంత్రి సమీక్షా సమావేశంలో రెవెన్యూ జనరెట్ చేయడానికి కావాల్సిన అన్ని అవకాశాలు ఉపయోగించుకోవాలని చేసిన సూచనలు ఎంత వరకు ముందుకు వెళ్తున్నామని అధికారులను అడిగి తెలుసుకున్నారు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవాలని ఆదేశించారు స్కూల్ బస్సుల ఫిట్నెస్ విషయంలో కఠినంగా వ్యవహరించాలని, ఆటో లలో విద్యార్థులను తీసుకొని ఓవర్ లోడ్ తో తీసుకెళ్తున్న వారిపై అధికారులు తనిఖీలు నిర్వహించాలని సూచించారు ఇప్పటికే యునిసెఫ్ రాష్ట్రంలో రోడ్డు భద్రత పై తీసుకోవాల్సిన కార్య క్రమాల పై పలుమార్లు సమావే శాన్ని నిర్వహించారనీ దానిని ప్రభుత్వ ,ప్రైవేట్ స్కూల్ లు కాలేజీల్లో ప్రతి విద్యార్థికి రోడ్ సేఫ్టీ అవేర్నెస్ ఉండేలా చర్యలు తీసుకో వాలని సూచించారు. రాజ్ భవన్ స్కూల్ లో రోడ్ సేఫ్టీ కార్యక్రమం కోసం ఇప్పటికే 5 లక్షలు మంజూరు చేశామని తెలిపారు.స్కూల్ , కాలేజి విద్యార్థులకు రోడ్డు సేఫ్టీ పై ఆధునిక సాంకేతిక పద్ధతిలో ఉండేలా వారికి కరికులం ఉండాలని తెలిపారు ప్రతి సంవత్సరం దేశంలో రోడ్డు ప్రమాదాలలో లక్షా 60 వేల మంది మరణిస్తుండగా తెలంగాణ లో ప్రతి రోజూ 20 మంది రోడ్డు ప్రమాదాల్లో మృత్యువాత చెందుతున్నారని వీటిని నివారించడానికి తీసుకోవాల్సిన చర్యలపై అడిగి తెలుసుకున్నారు రోడ్డు నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారిపై కఠినంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు మోటార్ వాహన చట్టం ప్రకారం వారి లైసెన్స్ లు రద్దు చేయాలని సూచించారు స్క్రాప్ పాలసీ ,ఆటోమాటిక్ టెస్టింగ్ స్టేషన్స్ ఇతర రవాణా పాలసీ లను అధ్యయనం చేయడానికి రవాణా శాఖ అధికారుల బృందం ఇప్పటికే వివిధ రాష్ట్రాలను సందర్శించి అధ్యయనం చేసి అక్కడ అమలవుతున్న బెస్ట్ పాలసి ఒక సమగ్ర నివేదికను అధికారులు అందించారు అధికారులు ఇచ్చిన సమగ్ర రిపోర్ట్ పై పలు మంత్రి పొన్నం ప్రభాకర్ సూచనలు చేశారు. దానిపై మరోసారి తుది నివేదిక తయారు చేయాలని ఆదేశించారు రవాణా శాఖ కార్యాలయాలు ప్రైవేట్ భవనాల్లో కొనసాగుతున్న వాటి లిస్ట్ తీసి ఎక్కడెక్కడ ఉన్నయో అక్కడ కలెక్టర్ లకి ప్రభుత్వ స్థలాల కోసం లెటర్స్ పెట్టాలని సూచించారు ఫీల్డ్ లో ఉపయోగకరంగా ఉండేందుకు రవాణా శాఖ అధికారులకు టాబ్స్ ఇవ్వడంతో పాటు వారి ఫీల్డ్ విజిట్ చేయడానికి వాహన సౌకర్యం ఏర్పాటు చేయాలని సూచించారు రేషనైజడ్ ప్రాసెస్ లో రెవెన్యూ టార్గెట్స్ ను పెంచాలి ఎవరైతే అన్ని రకాల నిబంధనలు పాటిస్తున్నప్పటికి అలాంటి ప్రయాణికులపై రవాణా శాఖ అధికారులు ఎలాంటి ఇబ్బందులు పెట్టకుండా జాగ్రత్తగా వ్యవహరించాలి

# శ్రీ ఎస్‌పిబి సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ, ఎస్‌పిబి కల్చరల్, సోషల్ ఆర్గనైజేషన్ పద్మవిభూషత్ ఎస్‌పి బాలసుబ్రహ్మణ్యం 4వ వర్ధంతి,స్వరార్చన

**ఖైరతాబాద్ 25సెప్టెంబర్ (నవభూమి ప్రతినిది)–** ఎస్.పి.బి. సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ ఎస్ పి బి కల్చరల్, సోషల్ ఆర్గనైజేషన్పద్మవిభూషత్ శ్రీ ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం 4వ వర్ధంతిస్వరార్చన కార్యకమం ఆలైడ్ ఆర్టిస్ట్ ఆడిటోరిమం లో జరిగినది విచ్చేస్తున్న సినీ నేపధ్య గాయని గాయకులు చరణ్ ముఖ్య పాత్ర పోషించిన వీరు పాడిన పాటలు అలరించాయి కామేశ్వరరావు కందర ముఖ్య పాత్ర పోషించినారు






# భూకబ్జా దారులపై చర్యలు తీసుకోవాలి

**గుండాల సెప్టెంబర్ 25 నవభూమి:** గుండాల మండల కేంద్రంలో భూ కబ్జాలు దందా విపరీతంగా జరుగుతుందనీ తుడుం దెబ్బ నాయకులు చింత వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలో జిసిసి పెట్రోల్ బంకుస్థలం ఇచ్చిన దాత వేరే ఉంటే వేరే వారు బంకు చుట్టూ ఉన్న ఖాళీ స్థలమును కబ్జా చేస్తున్నారు ఏమి తెలియనట్లు చూస్తుంది రెవిన్యూ శాఖ. కబ్జా చేసిన వారికి ఎటువంటి హక్కు పత్రాలు లేనప్పటికీ లేనప్పుడు వారిపై ఎటువంటి చర్యలు తీసుకోలేక పోతుంది రెవెన్యూ శాఖ ఏజెన్సీలో 1/70 చట్టం ఉన్నప్పటికీ గిరిజనేతరులు మాత్రం రియల్ ఎస్టేట్ వ్యాపారం కొనసాగిస్తూ ఆదివాసి భూములు కబ్జా చేస్తున్నారు జిల్లాలు ఎక్కడ లేని రేట్లు గుండాల మెయిన్ రోడ్డు వెంబడి గుంట స్థలం ఐదు లక్షల నుండి ఏడు లక్షలు మధ్య వ్యాపారం జరుగుతుంది ఏజెన్సీ మండలంలో విచ్చలవిడిగా బహుళ అంతస్తు నిర్మాణం జరుగుతుంది. దీనిపై ఇక్కడి గ్రామపంచాయతీ అధికారులు మండల ఎమ్మార్వో ఎటువంటి స్పందన లేదు గుండాల మండల ఇప్పటికైనా రెవెన్యూ శాఖ ఈ భూకబ్జా దందా అని ఆపాలని మండల ప్రధాన కార్యదర్శి చింత వెంకటేశ్వర్లు డిమాండ్ చేస్తున్నారు. ఎటువంటి చర్యలు తీసుకుని ఎడల జిల్లా కలెక్టరేట్ ముట్టడి ఉంటుందని ఆయన డిమాండ్ చేశారు

# అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల పట్టాలు

- టియుడబ్ల్యూ జే -ఐజేయు రాష్ట్ర కోశాధికారి మోతె వెంకటరెడ్డి
- దరఖాస్తుల స్వీకరణకు శ్రీకారం చుట్టిన టీయూడబ్ల్యూజె
- కుత్బుల్లాపూర్ లో టియుడబ్ల్యూజే -ఐజేయు ఆధ్వర్యంలో దరఖాస్తుల స్వీకరణ,

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 25( నవభూమి ప్రతినిధి)** అ,ర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల పట్టాలు ఇప్పించడానికి కృషి చేస్తామని టి యు డబ్ల్యూ జే ఐ జేయు రాష్ట్ర కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి తెలిపారు. బుధవారం మల్లాపూర్ లోని ఎస్ ఎల్ ఎన్ ఎస్ ఫంక్షన్ హాల్ లో యూనియన్ నియోజకవర్గ అధ్యక్షుడు పళ్ళ మహేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఉప్పల్ నియోజకవర్గ జర్నలిస్టుల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని అర్హులైన వర్కింగ్ జర్నలిస్టుల నుంచి జిల్లా పట్టాల కోసం దరఖాస్తుల స్వీకార ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల పట్టాలు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం సానుకూల దృక్పథంతో ఉన్నందున అవకాశం ఉన్నంత మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల పట్టాలు లభించేలా తాము పాటు పడతామని ఆయన స్పష్టం చేశారు. జర్నలిస్టులు ఎంతో కాలంగా ఎదురు చేస్తున్న ఇళ్ల పట్టాల విషయమై తమ కలలు సాకారం అయ్యే సమయం ఆసన్నమైందని ఆయన అన్నారు. ఇళ్ల పట్టాలతో పాటు జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలపై చర్చించడానికి త్వరలో ముఖ్యమంత్రితో జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. టి యు డబ్ల్యూ జే (ఐ జేయు) మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి దొంతుల వెంకట్రాం రెడ్డి లు మాట్లాడుతూ యూనియన్లకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్టు ఇళ్ల పట్టాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. వివిధ మీడియా సంస్థల్లో పనిచేస్తున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఇళ్ల పట్టాల కోసం తాము సేకరించిన దరఖాస్తులను ప్రెస్ అకాడమీ చైర్మన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి పంపుతామని వారు తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గానికి సంబంధించి బుధవారం దరఖాస్తులు చేయలేని వారు ఈనెల 27 వ తేదీ నాటికి తమ దరఖాస్తు ఫారాలను అన్ని వివరాలతో తమ ప్రాంతాల్లోని జిల్లా కార్యవర్గ సభ్యులకు అందజేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఇళ్ల స్థలాల కోసం యూనియన్ ద్వారా దరఖాస్తు చేసుకునే వారు ఒకవేళ ఏదైనా జర్నలిస్ట్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీలలో సభ్యులుగా ఉంటే వాటిని రద్దు చేసుకోవడం మంచిదని వారు సూచించారు. ఈ సమావేశంలో టి యు డబ్ల్యూ జే (ఐ జేయు) మేడ్చల్ జిల్లా కమిటీ ప్రతినిధులు కేసీ మోహన్, పంజాల శ్రీనివాస్, ఆదిమూలం శ్రీనివాస్, అక్బర్, చంద్రమౌళి, విజయ్,శ్రీధర్, కాప్రా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అశోక్, ప్రధాన కార్యదర్శి బాలరాజ్ గౌడ్, ఉప్పల్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి నరోత్తం రెడ్డి ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని విలేకరులు పాల్గొన్నారు.

**కుత్బుల్లాపూర్, లోవర్కింగ్ జర్నలిస్టుల ఇళ్లపట్టాలకు దరఖాస్తు ఫారాలు స్వీకరణ**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికీ . రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే జర్నలిస్టులందరికీ ఇళ్ల పట్టాల పంపిణీ చేపట్టడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తోందన్నారు .ఇందులో భాగంగా తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో వర్కింగ్ జర్నలిస్టుల వివరాల సేకరణ చేపట్టింది. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం టియుడబ్లజే మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కమిటీ సారథ్యంలో జిల్లాలోని నియోజకవర్గాల వారీగా జర్నలిస్టుల వివరాల సేకరణ చేపట్టడానికి నిర్ణయించడం జరిగింది.

ఇందులో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో పనిచేస్తున్న జర్నలిస్టు మిత్రులందరి సమాచారం సేకరణ, ఇళ్లపట్టాలకు సంబంధించిన దరఖాస్తు ఫారం పూర్తి చేసి రేపటి నుండి అనగా బుధవారం మధ్యాహ్నం 12 గంటల నుండి ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల్లోగా లోగ అధ్యక్ష కార్యదర్శులకు అంద చేయాల్సిందిగా విజ్ఞప్తి. ఇసి సమావేశం అనంతరం నుండి సభ్యుల నుండి దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుంది. అవకాశాన్ని జర్నలిస్టు మిత్రులందరు సద్వినియోగం చేసుకోగలరు.

రేపటి సమావేశానికి వచ్చే జర్నలిస్టులు తీసుకు రావలసిన పత్రాలు

1. పనిచేస్తున్న సంస్థ గుర్తింపు కార్డు
2. అక్రిడేషన్ కార్డులు(మొదటినుంచి ఇప్పటివరకు)..
3. సీనియార్టీని తెలిపే పత్రాలు
4. రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు
5. ఆధార్ కార్డు జిరాక్స్
6. రేషన్ కార్డు ఉంటే జిరాక్స

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పనిచేస్తున్న జర్నలిస్టులు మాత్రమే ఈ సమావేశానికి హాజరు కాగలరు. అన్ని రకాల మీడియా సంస్థల్లో పని చేస్తున్నవారు హాజరు కావచ్చు. అయితే అన్ని నియోజకవర్గాల్లో సమావేశాలు నిర్వహించడం జరుగుతుంది కాబట్టి ఏ ప్రాంతంలో పనిచేస్తున్నారు అక్కడే దరఖాస్తులు సమర్పించాలి. ఒక ప్రాంతంలో మాత్రమే వారు నమోదు చేసుకోవడానికి అవకాశం ఉంటుంది.రేపు మధ్యాహ్నం 12 గంటల నుండి రెండు గంటల వరకు. అలాగే గురువారం ఉదయం నుండి 10 గంటల నుండి ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల వరకు సూరారం ప్రెస్ క్లబ్ లో నేను అందుబాటులో ఉంటాము. మిత్రులందరు దరఖాస్తు ఫారాలను అందజేయాలనీ కోరారు.













## సొంత ఇండ్లు కట్టించే వరకు పోరును సాగించాలి

**పాల్వంచ సెప్టెంబర్ 25 నవభూమి ప్రతినిధి:** సిపిఎం శాఖ మహాసభలను నవ భారత్ సెంటర్లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందు గా అమరవీరుల చిత్రపటాలకి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం శాఖ మహాసభలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజె రమేష్ మాట్లాడుతూ ప్రతీ పెద కుటుంబానికి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, స్థలం ఉన్నవారికి ఐదు లక్షలు రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన పది నెలలు గడుస్తున్నపటికి ఒక్క పెద్దవాళ్ళకి ఇండ్లు నిర్మించి ఇవ్వలేదని విమర్శించారు. పెదలు ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకుని తల దాచుకుటుంటే వారిపై కఠినంగా వ్యవహరిస్తూ, గుడిసెలు కూల్చేసి, అక్రమ కేసులు బనాయించి, ఇబ్బందులు పెడుతున్నరన్నారు. ఇప్పటికీ పేదలు కోర్టులో చుట్టూ తిరుగుతూ కాళ్ళు అరిగేలా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యవసర సరుకులు పంపిణీ కూడా అంతంత మాత్రమే చేస్తున్నారన్నారు , పింఛన్లు కూడా ఇవ్వకుండా నెలల తరబడి కాలయాపన చేస్తూ సక్రమంగా ఇవ్వకుండా కాలం నడిపిస్తున్నారని అన్నారు. మహిళలకు బస్సు ప్రయాణం ఉచితం అని ఆ ఒక్కటి చెప్పి, మిగతా సంక్షేమ పథకాలలో పేదలను మాత్రం అనక ఇబ్బందులు గురిచేస్తున్న తీరు పై ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై భవిష్యత్తులో సీపీఎం పార్టీ ఆద్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమలు ఉదృతం.

## దత్తత గ్రామం చెన్నాపురంలో రూ.1 కోటి 7 లక్షలతో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన ఎమ్మెల్యే జారె

**అశ్వారావుపేట రూరల్ సెప్టెంబర్ 25 నవభూమి:** ప్రభుత్వం ప్రతిష్టాత్మక ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా అశ్వారావుపేట మండలం చెన్నాపురం మారుమూల గిరిజన గ్రామం లో అధికారుల పర్యవేక్షణలో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించి అధికారులకు గ్రామస్తులకు ముఖాముఖి ఏర్పాటు చేసి వారి సమస్యలను నేరుగా తెలుసుకున్నారు అదే రోజు చెన్నాపురాన్ని దత్తత తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రకటించారు. దత్తత గ్రామంలో వారం రోజులు గడవకముందే ఒక కోటి ఏడు లక్షలు రూపాయలు నిధులు మంజూరు చేసి అభివృద్ధి కార్యక్రమాలను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు ఈ సందర్భంగా ఈ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరచటానికి ముందుగా పూర్తిస్థాయిలో సి సి రోడ్లు డ్రైనేజీ నిర్మాణం చేపట్టటం జరుగుతుందని త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే ఇందిరమ్మ ఇండ్ల పథకం కూడా నియోజకవర్గంలో మొదటిసారిగా ఇక్కడి నుంచే ప్రారంభిస్తామని అలాగే నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పదంలో నడిపించటానికి అధికారులు విశేషంగా కృషి చేయాలని ప్రజలకు అందుబాటులో ఉండి వారి ప్రతి అవసరాన్ని గమనించి తనకు నివేదిక అందించాలని అన్ని శాఖల అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో



మండల కాంగ్రెస్ నాయకులు స్థానిక కాంగ్రెస్ నాయకులు అభిమానులు కార్యకర్తలు గ్రామస్తులు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు...

# స్వచ్ఛత హి సేవాపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**కుత్బుల్లాపూర్ , సెప్టెంబర్ 25(నవభూమి ప్రతినిధి )** దుండిగల్ మున్సిపల్ పరిధిలో స్వచ్ఛత హి సేవ 2024 కార్యక్రమంలో బాగంగా స్కూల్స్, కాలేజీల వద్ద విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు మరియు క్విజ్ కాంపిటీషన్ నిర్వహించినారు, దుండిగల్ లోని ఎం ఎల్ఇంఆర్ ఐటి కాలేజీలో మున్సిపల్ కమిషనర్ కే సత్యనారాయణ రావు కాలేజీ విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన మరియు క్విజ్ కాంపిటేషన్ పోటీలు నిర్వహించినారు, ముఖ్యంగా "స్వచ్ఛత హి సేవ" స్వచ్ఛ తెలంగాణ స్వచ్ఛ దుండిగల్ కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ బ్యాన్, వాటి వలన పర్యావరణానికి జరుగుతున్న నష్టం, సోర్స్ సెగ్రికేషన్ ఇంటింటిలోనే తడి చెత్త పొడి చెత్త వేరు చేసి తడి చెత్తని కాంపోస్టుగా తయారు చేయటం, ఎన్విరాన్మెంటుకు హానికరం కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల పైన, పోటీలు నిర్వహించడం జరిగింది, అదేవిధంగా అన్ని వార్డు లలో ఉన్న జిల్లా పరిషత్ హై స్కూల్ లలో ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది, ఈ ఈ పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే సత్యనారాయణ రావు , ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ పి.సాత్విక్ ,సానిటరీ ఇన్స్పెక్టర్ రామచందర్, వార్డ్ ఆఫీసర్స్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు











# గాజులరామరంలో కబ్జాకు గురవుతున్న బృందం చెరువు

## పట్టించుకోని ఇరిగేషన్ - రెవెన్యూ అధికారులు, కనుమరుగై పోనున్న చెరువు -కుంటలు

## గాజుల రామారంలో చెరువులు ఉంటాయా లేదా?

## హైడ్రా అధికారులు గాజులు రామారం చెరువుల వైపు చూడండి

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 25(నవభూమి ప్రతినిధి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని గాజులరామరం లోని చింతల్ - చెరువు - బందం చెరువు లో భూబకాసుల ఇళ్లు నిర్మాణాలు చేస్తుండడతో చెరువులు కనుమరుగై పోతున్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు సర్వే నెంబర్ 444, 469-,468 లో బృందం చెరువు అలుగులు రాత్రికి రాత్రిరే ,తెప్పేస్తుండడంతో చింతల్ చెరువు లో నీళ్లులు లేకుండా పోతున్నాయి..ఎఫ్ టియు, బంఫర్ జోన్ ఆనకుండా నిర్మాణాలు చేస్తుండడంతో చెరువు లను మింగేస్తున్నాలని ఆందోళన చెందుతున్నారు. చెరువుల కింద రావణుని పట్టా భూములు కన్పించకుండా పోయో ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుత్బుల్లాపూర్ రెవెన్యూ కార్యాలయం కూతవేటు దూరంలో ఉన్న అటు చూసి, దాఖలాలు లేవ్ అంటున్నారు.ఇరిగేషన్-రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదనిఅంటున్నారు.చింతల్ చెరువు రూమ్ తీస్తుండడతో ,అందులో నీళ్ళు లేకుండా పోతున్నాయని అంటున్నారు. కళ్లముందు చెరువు లు, కన్పించకుండా పోతున్నాయనీ అంటున్నారు. ప్రజా ప్రతినిదులకు, అధికారులకు చెప్పినా లాభం లేకుండా పోతుందన్నారు. ఇప్పటికైనా హైడ్రా అధికారులు చర్యలు తీసుకోనీ చెరువు లను రక్షించాలి గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.









# సోడే వెంకటేష్ కుటుంబానికి చేయూత ట్రస్ట్ చేయూత



**బూర్గంపాడు సెప్టెంబర్ 25 నవభూమి:** బూర్గంపాడు మండల పరిధిలో కృష్ణ సాగర్ పంచాయతీ బత్తుల నగర్ గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పూరిల్లు పూర్తిగా దగ్ధమైన కుటుంబానికి అండగా నిలబడేందుకు రేకులు ఇల్లు నిర్మాణానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఎన్నో సేవ కార్యక్రమంలో విద్యా, వైద్యం లో ముందు ఉండి తమ వంతు సహాయం చేస్తూ ప్రజాదరణ పొందుతూన్న చేయూత ట్రస్ట్ ఈ విషయం తెలుసుకోని కుటుంబాన్ని దైర్య పరిచి ట్రస్ట్ ట్రెజరర్ గా ఉన్న జక్కిరెడ్డి మల్లారెడ్డి ఇంకా అనేకుల ద్వారా వారికి సహాయం చేపిస్తున్నారు. మునుముందు కుటుంబానికి ఇంకను అండగా ఉంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో చేయూత ట్రస్ట్ సభ్యులు కేవీ సార్, మల్లారెడ్డి, చంటి, నర్సిరెడ్డి, బాలు సార్, బాలనాగిరెడ్డి, శ్రీను, వెంకటరెడ్డి,మల్లేష్, చేతుల శ్రీను ఇతరులు పాల్గొన్నారు

# జాతీయ స్థాయి కరాటే పోటీలలో శ్రీ చైతన్య స్కూల్ విద్యార్దుల ప్రతిభ



**పాల్వంచ సెప్టెంబర్ 25 నవభూమి ప్రతినిధి:** పట్టణ పరిధి లోని కాంట్రాక్టర్స్ కాలనీలో గల శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ఈ నెల 22 ఆదివారం హైదరాబాద్ లో కోట్ల విజయ భాస్కర్ రెడ్డి స్టేడియంలో జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటిలలో పాల్గొని ప్రతిభ చాటారు. పాఠశాల విద్యార్థులు కార్తీక్, రోష్ని, ధను శ్రీ కటా విభాగంలో గోల్డ్ మెడల్స్, హేమ రుద్రిక, భవిష్య సింధు, లక్ష్మిధర్ కటా విభాగంలో సిల్వర్ మెడల్స్, నిహాల్, ఉద్విత‌లు బ్రోన్జె మెడల్స్ సాదించి రికార్డ్ సృష్టించారు. ఈ సందర్బంగా పాఠశాల లో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజయం సాధించిన విద్యార్దులను పాఠశాల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీ విద్య, ఏజీఎం జయ ప్రకాష్, హై స్కూల్ కో- ఆర్డినేటర్ వెంకట్, ప్రిన్సిపాల్ రమ్య, ప్రైమరీ ఇన్చార్జ్ స్వర్ణలత, కరాటే మాస్టర్ పవన్ రెడ్డి విజయం సాధించిన విద్యార్దులను, పాఠశాల సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

# మండల విద్యాశాఖాధికారిగా సత్యనారాయణ



**చంద్రుగొండ సెప్టెంబర్ 25 నవభూమి:** చంద్రుగొండ మండల విద్యశాఖాధికారిగా ఎం సత్యనారాయణ బుధవారం బాధ్యతలు స్వీకరించాడు. గతంలో పనిచేసిన ఎస్ సత్యనారాయణ ఖమ్మం జిల్లా పెనుబల్లి మండల ఎంఈఓగా బదిలీపై వెళ్లటంతో మండలంలోని రేపల్లెవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా పనిచేస్తున్న ఎం. సత్యనారాయణకు పూర్తి అదనపు బాధ్యతలు(ఎఫ్ఎసి) ఎంఈఓగా నియమితులైనాడు. ఎంఈఓ బాధ్యతలు చేపట్టిన సత్యనారాయణను పలువురు ఉపాధ్యాయులు, ఉద్యోగ సంఘాల బాధ్యులు కలిసి అభినందనలు తెలియజేశారు..